క్లుప్తంగా

పరీక్షలంటే భయం వీడాలి



సిరికొండ: పరీక్షలంటే భయపడకూడదని, ప్రశాంతంగా రాయాలని ధర్పల్లి సీఐ భిక్షపతి సూచించారు. సిరికొండ సత్యశోధక్ పాఠశాలలో ఆదివారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి సీఐ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలిపారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. ఎస్సై రమేష్, శ్రీకాంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ నర్సయ్య, స్కౌట్స్ గైడ్స్ రాష్ట్ర ప్రతినిధి సాల్మన్, డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

అలరించిన ఫుడ్ ఫెస్టివల్



నిజామాబాద్ సిటీ: నగరంలోని అశోక అవెన్యూ అపార్ట్‌మెంట్‌లో ఆదివారం నిర్వహించిన చిన్నారుల ఫుడ్ ఫెస్టివల్ అలరించింది. ఈసందర్భంగా అపార్టుమెంట్‌లోని చిన్నారులంత కలిసి వివిధ రకాల వంటకాలు చేశారు. అనంతరం చిన్నారులు వంటకాలను అపార్టుమెంట్ వాసులకు వడ్డించారు. వచ్చిన డబ్బులతో చిన్నారులు అపార్టుమెంట్‌లోగల అమ్మవారి ఆలయానికి కుండను అందజేశారు.

ఐక్యత మహాసభలకు తరలిన నాయకులు



సిరికొండ: మండలానికి చెందిన సీపీఐఎంఎల్ ప్రజాపంథా పార్టీ నాయకులు ఆదివారం ఖమ్మంలో నిర్వహిస్తున్న విప్లవ పార్టీల ఐక్యత మహాసభలకు తరలివెళ్లారు. ఈనెల 5వరకు సభలు జరుగుతాయని వారు తెలిపారు. నాయకులు రమేష్, బాబన్న, దామోదర్, లింబన్న, సాయారెడ్డి, అనీస్, రమేష్, భూమేష్, బాల్‌రెడ్డి, రమ, పుష్పలత, మానస, బాలకిషన్, జమున, స్వరూప, ఎర్రన్న, నరేష్ తదితరులు వెళ్లారు.

'భారీ మెజార్టీతో గెలిపించాలి'

డొంకేశ్వర్(ఆర్మూర్): ధర్మపురి అర్వింద్‌కు బీజేపీ అధిష్టానం రెండోసారి ఎంపీ టికెట్ ఖరారు చేయడం పట్ల బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు మారంపల్లి గంగాధర్ హర్షం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో రైతులు, విద్యార్థులు, మహిళలు అన్ని వర్గాల ప్రజలు మళ్లీ అర్వింద్‌కే ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అర్వింద్‌కు కేంద్రంలో మంత్రి పదవి వస్తే నిజామాబాద్ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ

బోధన్: సౌత్ ఏషియన్ కరాటే -2024 చాంపియన్‌షిప్ పోటీలో బోధన్‌కు చెందిన ఒకినోవా కరాటే సంస్థ ముగ్గురు విద్యార్థుల పాల్గొని ప్రతిభ చాటారు. ఆదివారం హైదరాబాద్‌లో కల్యాణి కరాటే అకాడమీ ఆధ్వర్యంలో సౌత్ ఏషియన్ చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో పాల్గొన్న బోధన్(అండర్ -12) విద్యార్థులు మహవీర్, సుమిత్ , అక్షయ్‌లు కరాటే వివిధ విభాగాల్లో ప్రతిభ చాటి గోల్డ్ మెడల్, ప్రశంసా పత్రాలను సాధించారు. నిర్వాహకుల చేతుల మీదుగా అవార్డులందుకున్నారు. ఈ విషయాన్ని కరాటే మాస్టర్ అశోక్‌రోడే తెలిపారు.

ఉచిత కరెంట్ అందేవిధంగా చర్యలు చేపట్టాలి



వర్ని: మండల కేంద్రంలో గృహలక్ష్మి పథకం అమలు తీరుతెన్నులను వర్ని ఎంపీపీ మేక శ్రీలక్ష్మీ వీర్రాజు ఆదివారం పరిశీలించారు. విద్యుత్ ఉద్యోగులు జీరో కరెంట్ బిల్లు తీస్తున్న విధానాన్ని పరిశీలించి పథకం సక్రమంగా అమలు అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు. ఎక్కడైనా లోపాలు ఉంటే వాటిని సరిదిద్ది పేదలకు లబ్ధి చేకూర్చాలని ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోని వారు ఉంటే మండల కార్యాలయంలో దరఖాస్తులను అందజేయాలని సూచించారు.





నగరంలోని డీఆర్సీలో మూలన పడి ఉన్న రూ. లక్షల విలువ చేసే పారిశుధ్య నిర్వహణ యంత్రాలు

మూణ్నాళ్ల ముచ్చటేనా?

- మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పారిశుధ్య యంత్రాల కొనుగోలు
- నిర్వహణ లేక కొన్నాళ్లకే చెడిపోయిన వైనం
- పట్టించుకోని అధికారులు

నగరంలో పారిశుధ్య నిర్వహణ కోసం మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో కొన్నేళ్ల క్రితం అధునాతన యంత్రాలను కొనుగోలు చేశారు. నగరంలో ఆయా యంత్రాలతో పారిశుధ్య పనులు చేపట్టినా.. నిర్వహణ సరిగాలేక కొన్ని రోజులకే మూలనపడ్డాయి. అయినా అధికారులు మరమ్మతులు చేపట్టకపోవడంతో రూ.లక్షల విలువ గల యంత్రాలు నిరుపయోగంగా మారాయి.

కార్పొరేషన్ రిపోర్ట్

నిజామాబాద్‌నాగారం: నగరాన్ని శుభ్రంగా ఉంచడానికి మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో కార్మికులు నిత్యం పారిశుధ్య పనులు చేపడుతున్నారు. కానీ పనులను మరింత వేగంగా నిర్వహించడానికి కొన్నేళ్ల క్రితం మున్సిపల్ అధికారులు రూ.లక్షల నిధులు వెచ్చించి అధునాతన యంత్రాలను తీసుకువచ్చారు. అయితే గత కొన్ని నెలలుగా ఈ వాహనాలు డీఆర్సీ సెంటర్‌కే పరిమితం అయ్యాయి. చెడిపోయిన వాహనాలకు మరమ్మతులు చేయించాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారు. ఫలితంగా వాహనాలు పూర్తిగా చెడిపోయే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు.

ఇదీ పరిస్థితి..

నగరంలో ప్రధాన రహదారులను శుభ్రం చేయడంతోపాటు, రోడ్లపై ఉన్న దుమ్మూధూళిని తొలగించడానికి మూడేళ్ల క్రితం స్వీపింగ్ మిషిన్లను తెప్పించారు. వాటిలో రూ. 1కోటీ, రూ. 40లక్షలు, రూ. 30లక్షలు విలువ చేసే వాహనాలు ఉన్నాయి. వీటిని మొదట్లో రోడ్ల మీద ఉదయం, రాత్రి సమయంలో బాగానే తిప్పారు. రోడ్లు కూడా శుభ్రం అయ్యేవి. వీటితో ప్రధాన రహదారులపై చిన్నచిన్న ఇసుక రేణువులు కూడా లేకుండా పోయేవి. దీంతో వాహనాదారులకు సైతం దుమ్మూ, ధూళితో ఇబ్బందులు ఉండేవికావు. అయితే ఈ వాహనాలు మూణ్నాళ్ల ముచ్చటే అన్న నానుడి నగరంలో వినిపిస్తోంది. సరైనా పర్యవేక్షణ చేయకపోవడంతో వాహనాలు చెడిపోయాయి. దీంతో వాహనాలకు మరమ్మతులు చేయించకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కొన్ని నెలలుగా వాహనాలను పట్టించుకోకపోవడంతో అవి మరింతగా చెడిపోయే ప్రమాదం ఉందని మున్సిపల్ సిబ్బంది చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి యంత్రాలు మరింతగా చెడిపోకముందే వాటికి మరమ్మతులు చేయించి, వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.



మరమ్మతులు చేయకపోవడంతో నిరుపయోగంగా మారిన పారిశుధ్య వాహనం

మరమ్మతులు చేయిస్తాం..

స్వీపింగ్ వాహనాలతో నగరంలోని ప్రధాన రహదారులను శుభ్రం చేసేవాళ్లం. ప్రస్తుతం అవి చెడిపోయాయి. మరమ్మతుల కోసం సంబంధిత అధికారులకు నివేదించాం. త్వరలోనే ఆయా వాహనాలకు మరమ్మతులు చేయించడానికి చర్యలు తీసుకుంటాం.

-సాజిద్‌అలీ, ఎంహెచ్‌వో

పెండింగ్‌లో నిధులు..

మున్సిపల్ వాహనాల మరమ్మతులకు జనరల్ ఫండ్ నుంచి కాకుండా హరితహారం నిధులు నుంచి రూ. 5లక్షల 60వేలు మంజూరు అయ్యాయి. ఇట్టి నిధులు నెలల తరబడిగా డీటీవో ఖాతాలో పెండింగ్‌లో ఉన్నాయి. నిధులు విడుదల కాగానే రూట్స్ కంపెనీతో మరమ్మతులు చేయిస్తాం.

– మురళి, మరమ్మతుల ఇన్‌చార్జి ఏఈ

పోలియో నిర్మూలనకు సహకరించాలి







దుబ్బ యూపీహెచ్‌సీలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్.. బోర్గాం(పి) గ్రామంలో.. డిచ్‌పల్లిలోని ఏడో బెటాలియన్‌లో..

సాక్షి నెట్‌వర్క్, నిజామాబాద్: సమాజంలో పోలియో నిర్మూలనకు ప్రతిఒక్కరూ సహకరించాలని నిజామాబాదర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, డీఎంహెచ్‌వో సుదర్శనం పేర్కొన్నారు. నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో ఆదివారం వైద్యశాఖఆధ్వర్యంలో చిన్నారులకు పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా నగరంలోని 16వ డివిజన్ దుబ్బ యూపీహెచ్‌సీలో పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ధన్‌పాల్ ప్రారంభించారు. 0-5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు తప్పక వేయించాలని ఎమ్మెల్యే తెలిపారు. డీఎంహెచ్‌వో సుదర్శనం, నాయకులు నాగోళ్ల లక్ష్మీనారాయణ, పంచరెడ్డి ప్రవళిక శ్రీధర్, మమతాప్రభాకర్, రాజు, రంజిత్, దీపక్ ఉన్నారు. డిచ్‌పల్లిలోని ఏడో బెటాలియన్‌లో కమాండెంట్ రాంప్రకాశ్ పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభించారు. అలాగే మోపాల్ మండలంలో 95.02 శాతం, సిరికొండ మండలంలో 95.04 శాతం పోలియో చుక్కల పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు. సోమ, మంగళ వారాల్లో కూడా పోలియో చుక్కలు పంపిణీ చేస్తామన్నారు.



కొలిప్యాక్ గ్రామంలో..



సికింద్రాపూర్ గ్రామంలో..



రావుట్ల గ్రామంలో..

ఉర్దూ అకాడమీ చైర్మన్‌కు సన్మానం



తాహెర్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు నగేష్‌రెడ్డి, కేశవేణు

తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్‌గా నియమితులైన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తాహెర్‌బిన్ హందాన్‌ను జిల్లా కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. నగరశివారులోని బోర్గాం(పి)లోగల తాహెర్ నివాసంలో ఆదివారం ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ నగర అధ్యక్షుడు కేశ వేణు, పీసీసీ ప్రధానకార్యదర్శి నగేష్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొండపాక రాజేష్, సృజన్ కుమార్, వెంకట్‌రెడ్డి, అంజిరెడ్డి, నాని, తదితరులు పాల్గొన్నారు.

–సాక్షి ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

ఆలయానికి రూ.లక్ష విరాళం

కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలో నిర్మిస్తున్న అయ్యప్ప దేవాలయానికి స్థానిక దాత ఏలేటి బాల్ రెడ్డి, స్రవంతి దంపతులు రూ. లక్ష విరాళంగా అందజేశారు. ఆదివారం దంపతుల కుమార్తె భవ్యంతి చేతుల మీదుగా అందించగా, ఆలయ కమిటీ సభ్యులు రసీదు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బద్దం రాజశేఖర్‌రెడ్డి, కొమ్ముల శ్రీనివాస్‌రెడ్డి, తీగల హరీష్‌రెడ్డి, శేఖర్ తదితరులున్నారు.



వైభవంగా పద్మనాభస్వామి చక్రతీర్థం





అనంత పద్మనాభస్వామి ఉత్సవమూర్తికి చక్రస్నానం నిర్వహిస్తున్న అర్చకులు

ఆధ్యాత్మికం

నిజామాబాద్ రూరల్: మండలంలోని మల్కాపూర్ (ఎ,) లక్మాపూర్ గ్రామాల శివారులోని శ్రీలక్ష్మీ అనంత పద్మనాభస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ముగిశాయి. ఈసందర్భంగా ఆదివారం స్వామివారికి చక్రతీర్థం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని అష్టముఖి కోనేరులో స్వామివారి ఉత్సవ విగ్రహాలకు అర్చకులు చక్రస్నానాలు చేయించి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామాల్లో ఉత్సవ విగ్రహాల శోభాయాత్ర నిర్వహించారు. ఆలయ అర్చకులు రమణాచారి, ఆయా గ్రామాల వీడీసీ ప్రతినిధులు చిన్న గంగారాం, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఎల్లమ్మదేవికి బోనాలు



నిజామాబాద్ సిటీ: నగరంలోని ఎల్లమ్మగుట్టలోగల ఎల్లమ్మదేవి ఆలయ వార్షికోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం భక్తులు భక్తిశ్రద్ధలతో బోనాలను ఊరేగించి అమ్మవారికి సమర్పించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాల ఊరేగింపులో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ మేయర్ ధర్మపురి సంజయ్, కార్పొరేటర్ న్యాలం రాజు, ఆలయ కమిటీ సభ్యులు, బీజేపీ నాయకులు స్వామి యాదవ్, ఆకుల శ్రీనివాస్, బొబ్బిలి వేణు, రవి పాల్గొన్నారు.



పాత కలెక్టరేట్ గ్రౌండ్‌లో తుప్పుపట్టిన మున్సిపల్ సామగ్రి, బ్యాటరీ ఆటోలు

మరమ్మతులు చేయించరూ!

మున్సిపల్ బ్యాటరీ ఆటోలు, తదితర సామగ్రి చెడిపోవడంతో నగరంలోని పాత కలెక్టరేట్ ఎదుట ఓ మూలన పడేశారు. వాటిని బాగుచేయకపోవడంతో తుప్పుపడిపోతున్నాయి. అధికారులు స్పందించి వాటికి మరమ్మతులు చేయించి, వినియోగంలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.

–సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీని తెరిపించాలి



ఎమ్మెల్యే భూపతిరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న చెరుకు రైతులు, నాయకులు

ఖలీల్‌వాడి/నిజామాబాద్ రూరల్: సారంగపూర్ చక్కెర ఫ్యాక్టరీని ప్రభుత్వమే తెరిపించి, నడిపించాలని చెరుకు రైతులు కోరారు. ఈమేరకు వారు ఆదివారం నగరంలోని రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. రైతులు మాట్లాడుతూ.. సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీ నడిచిన కాలంలో వేలాది మంది రైతులకు, కార్మికులకు, వ్యవసాయ కూలీలకు ఉపాధి లభించిందన్నారు. ప్రస్తుతం ఫ్యాక్టరీ మూతపడటంతో వారంతా రోడ్డున పడ్డారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫ్యాక్టరీని తెరిపిస్తే వేలాది మందికి ఉపాధి లభిస్తుందన్నారు. ప్రభుత్వ సబ్ కమిటీ దృష్టికి సారంగపూర్ ఫ్యాక్టరీ విషయం తీసుకువెళ్లినట్లు ఎమ్మెల్యే రైతులకు వివరించారు. నాయకులు బొడ్డు గంగారెడ్డి, వేల్పూర్ భూమయ్య, మచ్చర్ల నాగయ్య, పృథ్వీరాజ్, రాధాకిషన్‌గౌడ్, సాయరెడ్డి, కృష్ణగౌడ్, దేవస్వామి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులివ్వండి..



ఎమ్మెల్యేను కలిసిన బర్దీపూర్ వీడీసీ ప్రతినిధులు

నిజామాబాద్ రూరల్ (డిచ్‌పల్లి): డిచ్‌పల్లి మండలంలోని బర్దీపూర్ గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వీడీసీ సభ్యులు కోరారు. ఈమేరకు వారు ఆదివారం నగరంలోని రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కలిసి, సమస్యలను విన్నవించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిచారని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను వారు సన్మానించారు. వీడీసీ ప్రతినిధులు ఈగ రాజిరెడ్డి, మోహన్‌రెడ్డి, మంగళి ధర్మయ్య, ఉగ్గెర జనార్ధన్, శ్రీనివాస్, నిర్మల సోలేమాన్ పాల్గొన్నారు.

ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తాం



నగరంలో ఉపాధ్యాయినులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి, పీఆర్టీయూ నాయకులు

నిజామాబాద్‌అర్బన్: ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఒకటవ తేదీనే జీతాలు చెల్లిస్తామని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. నగరంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో ఆదివారం పీఆర్టీయూ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై, మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులతో స్నేహపూర్వకంగా ఉంటుందన్నారు. వారికి రావల్సిన పీఆర్సీ బకాయిలు, ఇతర బిల్లులు ఈనెల చివరిలో చెల్లిస్తామన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఖచ్చితంగా అమలు చేస్తామన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలన్నారు. అనంతరం పలువురు మహిళా టీచర్లను ఘనంగా సన్మానించారు. పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, వెంకటేశ్వర్‌గౌడ్, ఇల్తెపు శంకర్, పెంట జలంధర్, శంకర్, రాధ, ఆశరాణి, వరలక్ష్మి, లలిత పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	64,800	వెండి (కిలో)	75,000
22 క్యారెట్స్	59,755		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	16	గాజరుగడ్డ	45	60
బెండకాయ	50	70	పచ్చిమిర్చి	40	70
బీరకాయ	50	70	దోసకాయ	25	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	20	40
బీర్నిసుకాయ	30	60	గోబిగడ్డ	30	50
కాకరకాయ	50	70	గోబిపువ్వు	50	70
వంకాయ	45	65	బీట్‌రూట్	20	40
పాలకూర	20	40	కరివేపాకు	50	70
మెంతికూర	20	40	చామగడ్డ	60	80
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	50	70
పుదీనా	35	60	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	వ్యూహం (తెలుగు) - 10.55 ఊరు పేరు భైరవ కోన - 01.30, సమరసింహా రెడ్డి - 4.30, ఆపరేషన్ వాలెంటైన్ (తెలుగు) - 7.30, 10.30
స్క్రీన్-2	చారి-111 (తెలుగు) - 11.00, 1.40, హనుమాన్ - 04.30 వ్యూహం - 07.30 కిక్ (తెలుగు) - 10.30
స్క్రీన్-3	మా ఊరి రాజారెడ్డి (తెలుగు) - 10.30, ఆపరేషన్ వాలెంటైన్ (తెలుగు) - 1.30, భూతద్దం భాస్కర్ - 4.20, 10.20, ఊరుపేరు భైరవ కోన (తెలుగు) - 7.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఆపరేషన్ వాలెంటైన్ (తెలుగు) - 11.00, 1.55, 4.50, 7.45, 10.40
స్క్రీన్-2	డ్యూన్ - 2 (ఇంగ్లీష్) - 10.00 చారి 111 - 1.35, 10.10 వ్యూహం - 4.25 భూతద్దం భాస్కర్ (తెలుగు) - 7.10
స్క్రీన్-3	భూతద్దం భాస్కర్ (తెలుగు) - 12.10, డ్యూన్-2 (ఇంగ్లీష్) - 3.10, 6.40, 10.10
స్క్రీన్-4	ఇంటి నెం.13 (తెలుగు)-1.05, కిక్ - 3.50, ఆర్టికల్ 370 (హిందీ) 7.15
దేవి	ఆపరేషన్ వాలెంటైన్ (తెలుగు)
నటరాజ్	ఇంటి నెం. 13 (హిందీ)
లలితామహల్	సమరసింహా రెడ్డి - 11.00, 9.15 కిక్ (తెలుగు) - 2.15, 6.00
విజయ్	ఊరు పేరు భైరవకోన (తెలుగు)